విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29,నవంబర్ 2023

కొర్ర పోలూరు గ్రామ రైతులకు మిగులు భూములను పంచాలి

వాహనాన్ని అడ్డుకున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - గడివేముల : గడివేముల మండలం కొర్ర పోలూరు గ్రామం వద్ద నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా వచ్చిన అధికార పార్టీ నాయకులు, అధికారులను గ్రామ రైతులకు మిగులు భూమిని పంచాలని కోరుతూ సీపీఐ ఆందోళన నిర్వహించి కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సాములు డిమాండ్స్ కుడిన వినతిపత్రం అందజేశారు. మంగళవారం గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో వందలాది ఎకరాల భూములు అన్యాయక్రాంతమై అధికార పార్టీ నాయకులు బినామీ పేర్లతో భూములు ఆన్లైన్ చేసుకున్నారని వాటిలో తమ పొలాలు ఎక్కువ ధరలకుపోవాలని దుర్బుద్ధితో విద్యుత్ సబ్ష్టేషన్ ప్రారంభించడం జరుగుతుందని విద్యుత్ సబ్‌స్టేషన్ రావడం సీపీఐగా స్వాగతిస్తున్నామని కానీ కొర్ర పోలూరు గ్రామంలో నిరుపేద రైతులు తమ పొలాలలో ఎస్సార్ బీసీ కాలువ కు అలగనూరు రిజర్వాయర్ కోసము తమ భూములను రైతులు కోల్పోవడం జరిగిందన్నారు.గడివేముల మండలంలో అధికార పార్టీ నాయకుడు తన పలుకుబడితో మండలంలోని అనేక గ్రామాలలో మిగులు భూములను తమ బినామీ పేర్లతో ఆన్లైన్ చేసుకున్నాడని వాటిపైన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు సర్వే చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. భూములు కోల్పోయిన రైతులు పొలాలు చేసుకోవడానికి వీలుకాక వ్యవసాయ కార్మికుల మారడం బాధాకరమని కొర్రపోలూరు గ్రామ రైతులకు మిగులు భూములను పంచాలని లేనిపక్షంలో సీపీఐ ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిగులు భూములపై ఎర్రజెండాలు పాతి అర్హులైన నిరుపేద రైతులకుపంచి సాగు చేపిస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సభ్యులు సామెలు, ప్రసాద్, హరినాథ్, వెంకట శివుడు, స్వాతి, మూర్తుజాబీ,ఇబ్రహీం రైతులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - డోన్ : ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని సిపిఐ కార్యాలయం నక్కి రామన్న భవనం లో కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారులు సమైక్య జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, సిపిఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి అనుబంధంగా గొర్రెలు, మేకల పెంపకం ప్రధానమైన జీవనాధారంగా ఉందన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల 20 లక్షల గొర్రెల మేకల సంపద ఉందని, సుమారు నాలుగు లక్షల మంది కుటుంబాలు వారు గొర్రెల మేకల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.గ్రామీణ స్థాయిలో గొర్రెల మేకల పెంపకదారులు ప్రతి ఏడాది గొర్రెల మేకలకు అంతుచిక్కని వ్యాధులు సోకి లక్షల సంఖ్యలో చనిపోతున్నాయని, పశు వులు వైద్యశాలలో జీవాలకు వైద్యం అందుబాటులో లేదన్నారు. పుట్టిన జీవాల్లో 30% మృత్యువాత పడుతున్నా యన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పిన ఆచరణకు నోచుకోలేకపోవడం రైతు భరోసా కేంద్రాల్లో వెటర్నరీ అసిస్టెంట్లు పెట్టిన తగిన ఫలితం లేదన్నారు.కావున చేతివృత్తుల దారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమైక్య జిల్లా నాయకులు కే.చంద్రశేఖర్, వరదరాజులు, ఇంద్రాంపల్లె రామేశ్వర, సత్యమయ్య, మల్లంపల్లె బాలాజీ, తిమ్మాపురం రంగనాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధార్థ, సమాఖ్య మండల నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-అవుకు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. అవుకు టన్నెల్ నుండి 600 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి తీసుకోవలసిన భద్రత చర్యలపై కొన్ని సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు వున్న రహదారివెంట బందోబస్తు సిబ్బందిని నియమించాలని, హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగుల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, అవుకు టన్నెల్ వద్ద గల రోడ్డు కిరివైపులా బారికేడింగు వద్ద మరియు టన్నెల్ ఫొటోస్ ప్రదర్శన వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డోన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్ ,ఇంటెలిజెన్స్ డిఎస్పి గోపాలకృష్ణ,ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీధర్ రెడ్డి, మ్యాక్స్ ఇన్ఫ్రా లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీహరి, రూరల్ వాటర్ సప్లై ఎస్ .ఈ మనోహర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఇ పక్కిరయ్య,స్పెషల్ బ్రాంచ్ సిఐ సుర్యమౌలి, బనగానపల్లి సిఐ తిమ్మారెడ్డి, అవుకు ఎస్ఐ విష్ణు నారాయణ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ జరిమాన

విశాలాంధ్ర - డోన్ రూరల్: సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా తప్పదని ఆర్టీవో క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం వాహన తనిఖీలలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బస్సు ఆంధ్ర ప్రదేశ్ కు కట్టవలసిన రోడ్ టాక్స్ కట్టకుండా బెంగళూరు నుండి ఉత్తరప్రదేశ్ కు వెళుండటంతో సరైన పత్రాలు లేకపోవడం గుర్తించి ఆ వాహనానికి రూ.లు 40,4500 జరిమానా విధించి బస్సు ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు రోజుల క్రితం ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక మినీ బస్ కు రూ 26,5500/- జరిమానా విధించి సీజ్ చేయడం జరిగిందన్నారు.గత మూడురోజుల లో జరిగిన తనిఖీలలో రెండు బస్సులకు గాను మొత్తం 6,70,000/- జరిమానా విధించటం జరిగిందని వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని ,అలాగే వాహనాలకు పర్మిట్, లైఫ్ టాక్స్ రోడ్ టాక్స్ కలిగి ఉండి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రంలో వాహనం ప్రవేశించేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని క్రాంతి కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన ఆర్ నాగేంద్ర (44) ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడినట్టు ఎస్. ఐ. రమేష్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు నాగేంద్ర మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో అతని భార్య,బిడ్డలు సంవత్సరం కిందట ఇతన్ని వదిలి బనగానపల్లె మండలం కాపులపల్లి లో నివాసం ఉంటున్నారు. దీంతో నాగేంద్ర మద్యానికి బానిసై భార్య పిల్లలు వదిలేశారని మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఇంట్లో దూలానికి ఛీరతో ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. భార్య వెంకట సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలకు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : క్రీడా పోటీలపై ఆసక్తి గలవారు ఆడుదాం ఆంధ్ర పోటీలకు పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సాయి కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను డిసెంబర్ 15వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్రను నిర్వహిస్తున్నదని తెలిపారు. క్రికెట్ కబడ్డీ వాలీబాల్ కోకో బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు ఉంటాయని, 15 సంవత్సరాలు పైబడిన వారందరూ అర్హులని,ఈనెల 27వ తేదీ నుండి నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందని తెలిపారు.1902 ఫోన్ గాని,గ్రామ లేదా వార్డు సచివాలయాలలో నమోదు చేసుకోవచ్చున్నారు.

వైయస్సార్ బీమా ఆపదలో ధీమా

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో ఇటీవల మృతి చెందిన తలారి మహేష్ కుటుంబానికి వైఎస్సార్ భీమా పథకం కింద 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి,మరియు ఉప సర్పంచ్ వినోద్ రెడ్డి లు పేర్కొన్నారు. మృతుడి భార్య టి లక్ష్మి కి వైస్సార్ బీమా సొమ్ము అందజేసి కుటుంబ యజమానిని కోల్పోయి ఆపదలో దుఃఖం లో ఉన్న ప్రజలకు కాస్త అయినా దిమా కల్పిస్తుందని ఉప సర్పంచ్ వినోద్ రెడ్డి పేర్కొన్నారు. పొదుపు మహిళలు ప్రతి ఒక్కరు వైఎస్సార్ భీమా సౌకర్యం కలిగి ఉండేలా గ్రామ సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటరీలు వై కె పి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వెల్ఫర్ అసిస్టెంట్ ఖాసీం, వాలంటీరీ రామాంజనేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ సక్రమంగా అందించండి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రతినెల ప్రజలకు అందించే నిత్యావసరాల సరకుల సక్రమంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ రవీంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చౌక దుకాణం డీలర్లు, ఎండియు ,పంపిణీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం నిత్యవసర సరుకుల గోడౌన్ పరిధిలో సిరివెళ్ల రుద్రవరం మండలాలకు సంబంధించి 80 షాపులు ఉన్నాయన్నారు. వీటి పరిధిలో 34వేల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ప్రతినెల 30 తేదీ లోపల సరుకులు చౌక దుకాణాలకు చేరవేయాలి 1 తేదీ నుంచి 17 తేదీ లోపలబియ్యము ,చక్కర, కందిపప్పు, రాగులు సరుకులను వినియోగదారుల కు పంపిణీ చేయాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే విక్రయించాలని ఎక్కువగా వసూలు చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నిత్యవసరసరకుల పంపిణీ గోడౌన్ ఇంచార్జ్ ఆంజనేయులు, ఇంచార్జ్ ఆర్ ఐ రామ్ రంజిత్ కుమార్, పాల్గొన్నారు.

100 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర -గడివేముల : మండల పరిధిలోని కొరపోలూరు గ్రామంలో 100 కోట్లతో 220 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ వర్చువల్ గా సీఎం జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ పోచా బ్రమ్మనందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ వల్ల గడివేముల,వెలుగోడు, బండి ఆత్మకూరు, మిడ్తూరు మండలలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందజేయగలరన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ప్రత్యేక ఫిడర్లు ఏర్పాటు ద్వారా వ్యవసాయానికి పగటి పూట నిరంతరాయంగా 9గంటలు విద్యుత్ సరఫరా కానుందన్నారు.ఇన్నాళ్లు అధిక లోడు కారణంగా కరెంటు కష్టాలు ఉండేవని ఇప్పుడు ఈ ఉపకేంద్రం ద్వారా అధికాలోడు కష్టం తీరుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ట్రాన్స్‌కో ఎస్ఈ ఉమాపతి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ మల్లేశ్వరప్ప, ఎంపీపీ నాగమద్దమ్మ,వైసీపీ నాయకులు ఆనంద్, ఎల్లారెడ్డి, శివరామిరెడ్డి, రఘుమాధవ్ రెడ్డి, శ్రీకాంత్, పుల్లయ్య, గడివేముల ఉప సర్పంచ్ బాలిచేన్ని, మండల నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థిగా ఫరూక్ కు గ్రీన్ సిగ్నల్

- మైనార్టీకే పట్టం కట్టిన చంద్రబాబు
- నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జిగా ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : నవనందుల కోట నంద్యాలలో టీటీపీ అధినేత చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకే పట్టం కట్టారు. రాజకీయంగా నంద్యాల నవాబు అని ప్రజలు ముద్దుగా పిలుచుకొనే ఎన్ఎండీ ఫరూక్ కు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఖరారు చేశారు. దీంతో నంద్యాలలో గత కొద్ది నెలలుగా టీడీపీ టిక్కెట్ పై నెలకొన్న చిక్కుముడి విడిపోయినట్లేనని టీడీపీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు నాయుడును నంద్యాల పర్యటనలో ఉండగా పోలీసులు అరెస్టు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల పేరు మారుమ్రోగింది. రాజకీయ వ్యూహంలో భాగంగా నందమూరి బాలకృష్ణతో టీడీపీ రాష్ట్ర పోరాట కమిటీ సమావేశాన్ని నంద్యాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. దీంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో నంద్యాల శాసన సభ సీటును వైసీసీ పార్టీ హైకమాండ్ కూడా ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నట్లు సమాచారం. నంద్యాలలో టీడీపీ టిక్కెట్ కోసం ఎన్ఎండి ఫరూఖ్ తో పాటు భూమా బ్రహ్మానందరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డిలు పోటీ పడ్డారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని అధినేత చంద్రబాబు పార్టీలో సీనియర్ నేత, అజాతశత్రువు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన మైనార్టీ నాయకుడు ఫరూక్ కే మొగ్గు చూపినందన టిడిపి ఇన్చార్జి ఖరారు చేయడంతో టికెట్ కూడా దాదాపు ఖరారు చేసినట్లేనని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

రాబోయేది టీడీపీ ప్రభుత్వమే : భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తున్నదని, ప్రజలు అంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి లోని పడకండ్ల ఎస్సీ కాలనీలో టిడిపి నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు చెందిన బిజెపి, వైకాపాకు చెందినవారు తెలుగుదేశం పార్టీలో చేరారు. చిన్న స్వామి, హరి, నడిపి పెద్దన్న, ఓబులేసు, సుబ్బరాయుడు ఓబులపతి తో పాటు 70 కుటుంబాలు చేరారు.ఈ సందర్భంగా అఖిలప్రియ వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, కక్ష సాధింపులు అధ్యాయంగా పరిపాలన నడుస్తుందని ఆమె ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అందుకే తాము ఎక్కడికి పోయినా ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. ఆళ్లగడ్డ తాలూకా రాజకీయాల్లో భూమా దంపతులు అంటేనే కార్యకర్తలను కాపాడుతారని, ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటారని ఆమె అన్నారు. ప్రస్తుతం తాలూకాలో వైకాపా నాయకులు చేస్తున్న రాజకీయాలను చూసి సిగ్గుతో తలవంచుకొనేలా ఉన్నాయన్నారు. ప్రతి విషయంలోను డబ్బులు తీసుకొని పంచాయతీలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారని ఎన్ని జన్మలెత్తినా వారు మమ్మలను భయపెట్టలేరన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే జన రంజకమైన పాలన ఉంటుందన్నారు. పడకండ్లలో అభివృద్ధి చేసింది మా హయాంలోనే అన్నారు. గతంలో చేరిన వారు పలువురు తమ తప్పు తెలుసుకొని తమ దగ్గరకు వస్తున్నారని వారి రాకను మేము స్వాగతిస్తున్నామన్నారు. మా ఇంట్లో మనుషులైన మీరు తిరిగి మా దగ్గరికి రావడం సంతోషంగా ఉందన్నారు. వైకాపా, బిజెపికి చెందిన 70 కుటుంబాల వారు నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అందరం కలిసి ఆళ్లగడ్డను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమేనని భూమా అఖిలప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాయకులు ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కందుకూరు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బాల పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, మద్దిలేటి ఉన్నారు.

విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో దాదాపు రూ 138.59 కోట్లతో నిర్మించ తలపెట్టిన 220 కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ పద్దతిలో మంగళవారం శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర జలవనురుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ట్రాన్స్‌కో ప్రాజెక్ట్ ఎస్ఈ రామకృష్ణ,తదితరులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఆళ్లగడ్డలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు 220 కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. రైతుల కు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వారు తెలియజేశారు. వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శంకరమ్మ భాయి,ఎంపీపీ వీరభద్రుడు,జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, ఎంపీటీసీ వెంకట రాముడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషరమేష్, ఆపరేషన్స్ ఈఈ రమణారెడ్డి,డీఈలు రవికాంత్‌చౌదరి, గోపినాథ్,తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఏఈలు షాజహాన్,అఖిల్,వైసీపీ నాయకులు సర్పంచ్ గోవిందయ్య, రామగురివిరెడ్డి, రహమాన్,చాంద్‌బాష,లక్ష్మానాయక్,దస్తగిరి,సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రైతునగరంలో గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు రైతు నగరం శిల్పానగర్ లో కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో184 రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. ప్రతి గడపలో మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టారు. గతంలో ఎవరు కూడా సమస్యల కోసం మా ఇంటి వద్దకు రాలేదని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మా సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కొనియాడారు.ఎన్నికల్లో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వార్డు వైసిపి నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు పాడాలి చరమగీతం

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ పిలుపునిచ్చారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు .గ్రామానికి చేరుకున్న మాజీమంత్రికి గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందని రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు,నిరుద్యోగులు, యువత జగన్ నియంత పాలనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆరోపించారు.తెదేపా అధికారంలోకి వస్తే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు, నారాయణ రెడ్డి సర్పంచి మాధవి,టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు,చిన్నకేశాల్ రెడ్డి,రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తి,ఆదర్శాలతో ముందుకు వెళతాం

విశాలాంధ్ర - నంద్యాల : మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలతో ముందుకు వెళతామని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు, నంద్యాల టీడీపీ ఇంచార్జి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన అసమాన సేవలను, సంస్కరణలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కౌన్సిలర్ దూదేకుల జైనబి, సీనియర్ న్యాయవాది తులిసిరెడ్డి, మాజీ మహానంది దేవస్థానం చైర్మన్ కంచర్ల సురేష్ రెడ్డి, మనోహర్ చౌదరీ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగుర్ ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలంలోని పారుమంచాల గ్రామంలో పల్లెకి పోదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరయ్యారు.గ్రామంలో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల ద్వారా రూ34,09,20530. ప్రజలకు లబ్ధి చేకూరిందని ప్రజల వివరిస్తూ సంక్షేమ పథకాల డాష్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్నాయని ఆయన తెలిపారు. పేద ప్రజలకు నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, ఎంపీపీ సువర్ణమ్మ, ఎంపీడీవో నూర్జహాన్, తాసిల్దార్ పుల్లయ్య యాదవ్, ఈఓ ఆర్ డి చక్రవర్తి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఈదుల నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు దేవ సహాయం, చెంచి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయంలో ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ 11 వ పీఆర్సీ గడువు జూన్ నెలతో ముగియడం వలన జులై నుండి 12వ పీఆర్సీ అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమీషన్ చైర్మెన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ డా.మన్మోహన్ సింగ్ ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసి ఆరు నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉద్యోగులు ఆందోళన చెందుతు న్నారని, 11వ పీఆర్సీ లో కమీషన్ చైర్మెన్ ఇచ్చిన పీఆర్సీ నివేదికను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉద్యోగులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కానీ ఫిట్మెంటును ఇచ్చి,12 పిఆర్సికి మళ్ళీ కమీషన్‌ను నియమించడం కాలయాపనకే నని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని లేకపోతే ఉద్యోగుల నాణ్యమైన పిఆర్సికి హామీఇచ్చే వారికే ఉద్యోగుల మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్, ప్రదాన కార్యదర్శి మౌలాలి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బయ్య, బాలసుబ్బయ్య, ప్రసాద్, దేవేంద్ర రెడ్డి, నాగేంద్ర కుమార్, నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో మీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : టిడిపి అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీగా నిలుస్తుందని టిడిపి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మండల కోవెలకుంట్లకేంద్రమైన భీమునిపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, రాబోవు రోజులలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ 6 పథకాల ద్వారా ప్రజలకు కలిగే మేలు గురించి అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజలతో రచ్చబండ ద్వారా ప్రజావేదికను నిర్వహించి రాబోవు రోజులలో టిడిపి పార్టీ ద్వారా ఒక్కో ఇంటికి ఎంత మొత్తం లబ్ది చేకూరాతుందో వివరించారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఆమడాల మద్దిలేటి,రవికుమార్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆళ్లగడ్డ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని తుడుమలదిన్నె గ్రామంలో బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగి ప్రతి ఒక్కరికి భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తూ ఉందని మళ్లీ మంచి పాలన రావాలంటే ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పేరెడ్డి మోహన్ రెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, గోపిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 29,నవంబర్ 2023

బ్యాంకు మేనేజర్ తీరు మార్చుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఖాతాదారులపైన అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ మొండి వైఖరి నశించాలంటూ మంగళవారం మండల కేంద్రమ్కెన పెద్దకడబూరులోని స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు ఖాతాదారుల పట్ల నిర్లక్ష్య వైఖరి, దురుసుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఖాతాదారులు సమస్యలపై వచ్చినప్పుడు సమస్యలను వినకుండా విసుక్కుంటూ తర్వాత రా, రేపురా అడంగల్ లేదని, వన్ బీ తీసుకోరా లేదని బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నాడే గానీ పని చేయడం లేదని ఆరోపించారు. ఖాతాదారులపైన అధిక వడ్డీలు మోపుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కు ఎంతో మంది మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు వచ్చి బ్యాంకుకు మంచి పేరు తెచ్చారని, కానీ ఇప్పుడున్న అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు బ్యాంకులో ఇష్టా రాజ్యాంగ నడుపుతున్నారని విమర్శించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులుపై హెడ్ ఆఫీస్ అధికారులు తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నాయకులు తిక్కన్న, జాఫర్ పటేల్, ఇస్మాయిల్, హనుమంతు, నర్సింహులు,ఆంజనేయ,వీరేష్ పాల్గొన్నారు.

అక్రమాల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలి

▶▶సీనియర్ ఎమ్మెల్యే,స్థానిక ప్రజా ప్రతినిధి,ఆయన కుమారుడి పాత్రపై సమగ్ర దర్యాప్తు జరపాలి

▶▶సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆదోని : పట్టణంలో ఇటీవల కాలంలో భూకబ్జాలు సెటిల్మెంట్లు మట్కా,పేకాట మద్యం మాఫియా ఇసుక మాఫియా అక్రమబియ్యం మాఫియా,పాల్పడుతున్న అసాంఘిక శక్తులకు కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదోని పట్టణానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇటీవల కాలంలో పట్టణంలో భూకబ్జాలకు, అక్రమ కార్యకలాపాలకు,సెటిల్మెంట్లకు స్థానిక సీనియర్ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధి తెరలేపినట్లు ప్రముఖంగా ఆరోపణలు ఉన్నాయని, ఖాళీ స్థలాలు కనపడితే వారి అనుచరులు గద్దల వలె వాలి కబ్జాలకు పాల్పడుతున్నారని, స్థలాలు ఆక్రమించుకుంటున్నారని, న్యాయం కోసం బాధి తులు ఆ ప్రజా ప్రతినిధి దగ్గరకు పోతే న్యాయం చేయకుండా, సెటిల్మెంట్లు చేసి వారికి తూతూ మంత్రంగా కొంత డబ్బులు ఇచ్చి పంపుతున్నారని, బెదిరిస్తున్నారన్నారు. ఆదోని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని , జరుగుతున్న అక్రమ కార్యకలాపాలలో సీనియర్ ఎమ్మెల్యే ప్రజాప్రతినిధి ,ఆయన కుమారుడి ప్రముఖంగా ఆరోపణలు ఉన్నాయని వారి పాత్రపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించా లని అన్నారు. పట్టణంలో ఉన్న పార్కు స్థలాలను, సర్వేనెంబర్ 352 తో పాటు వందల ఎకరాల భూములను అధికారపార్టీ ముసుగులో అక్రమించుకుంటున్నారని, ఇన్ని అక్రమాల జరుగుతున్న రెవిన్యూ అధికారులు కానీ, మున్సిపల్ అధికారులు కానీ బాధితులకు న్యాయం చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని, న్యాయ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాల్సిన చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి ఎస్. సుదర్శన్,మండల కార్యదర్శి కల్లుబావిరాజు, జిల్లా సమితి సభ్యులు టి.వీరేష్ ఏఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి, విజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ బాషా పాల్గొన్నారు.

సమస్యలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమవుతున్నారని, తక్షణమే పరిష్కరించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎస్టియు మండల అధ్యక్ష,కార్య దర్శులు రామకృష్ణ,సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఎస్టియు ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న శుభ సందర్భం గా మండల విద్యాధికారి శివరాములను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. సంపాదిత సెలవులు నగదుగా మార్చుకోవడానికి అవకాశం కల్పించాలని,ఉపాధ్యాయుల ఎస్సార్లు అప్డేట్ చేయాలని కోరుతూ వినతిపత్రంలో రాతపూర్వకంగా పొందుపరిచారు.మండల విద్యాశాఖ అధికారి శివరాములు సానుకూలంగా స్పందిస్తూ మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తారని హామీ ఇచ్చినట్లు ఎస్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సుధాకర్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి షేక్షావలి ఎస్టియు సీనియర్ నాయకులు గోపాల్, మహదేవప్ప, ఈరన్న గౌడ్, దాసన్న,సుంకన్న, రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర- హొళగుంద : మండల కేంద్రమైన ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఏపీ సర్వ శిక్ష అభియాన్ ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓసత్యనారాయణకు సమ్మె నోటీసు పత్రాన్ని ఇచ్చారు.తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ వచ్చే నెల 20 నుండి చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత, రెగ్యులర్ ఎంప్లాయ్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించి అన్ని సదుపాయాలను తమకు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 జగన్నాథం, ఏపీ సర్వ శిక్ష అభియాన్ ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సంఘం నాయకులు సాయి వేష్ ,లక్ష్మన్న ,మల్లయ్య, సాయిరాం ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల కేంద్రమైన దేవనకొండ ఎస్సీ కాలనీలో సోమవారం విద్యుత్ ఘాతానికి ఓ దళిత కుటుంబానికి చెందిన రామాంజనేయులు గుడిసె అగ్నికి ఆహుతి అయి వీధిన పడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల పథకాలను అందించేలా కృషి చేస్తామన్నారు. హౌసింగ్ శాఖ నుండి ఇంటి నిర్మాణం కొరకు ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ బాధిత కుటుంబానికి రూ,20000 ఆర్థిక సాయం అందించారు.

జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్ నాయక్, వీఆర్వో జాకీర్ హుస్సేన్, మండల జడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు ఈదుల దేవరబండ ప్రభాకర్ నాయుడు,మద్దిలేటి, నరసప్ప పాల్గొన్నారు.

బీజేపీలో అసమ్మతి సెగ

బీజేపీ సమావేశాన్ని అడ్డుకొంటున్న కార్యకర్తలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బీజేపీ పార్టీలో అసమ్మతి సెగ రాసుకోంది. మంత్రాలయం నియోజకవర్గ స్థాయి సమావేశం పెద్దకడబూరులోని చౌడేశ్వరిదేవి ఆలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేశారు. మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ విష్ణువర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ చింతకుంట చిన్న ఈరన్న, జిల్లా నాయకులు మురళీ నాయుడు, పెద్దకడబూరు నేతలు పురుషోత్తం గౌడ్, తిమ్మారెడ్డి హాజరై తాలూకా స్థాయి సమావేశానికి ఏర్పాట్లు చేశారు. సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కనిగిరి నీలకంతప్ప హాజరవుతారని తెలుసుకున్న మంత్రాలయం మాజీ ఇంచార్జీ, హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి అనుచరులు బీజేపీ మండల అధ్యక్షురాలు గుమ్మల మేరమ్మ ఆధ్వర్యంలో కార్యకర్తలు అడ్డుకొనేదుకు సిద్ధమయ్యారు. జిల్లా అధ్యక్షులు నీలకంతప్ప సమావేశానికి వస్తే ఇక్కడి పరిస్థితులపై నిలదీయ్యాలని సన్నద్ధమయ్యారు. సమావేశం వద్దకు వెళ్లి రచ్చ చేయడానికి ప్రయత్నించగా ఎస్ఐ మహేష్ కుమార్, పోలీసులు అడ్డుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షురాలైన తనకు ఒక్క మాటైనా చెప్పకుండా తాలూకా స్థాయి సమావేశం జరపడం ఏమిటని, దళితురాలు అయినందుకు పార్టీలో చిన్నచూపు చూస్తున్నారని బీజేపీ జిల్లా నేత మురళీ నాయుడుతో వాగ్వివాదానికి దిగారు. బీజేపీ నేత పురుషోత్తం రెడ్డి మంత్రాలయం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేశారని, అలాంటి నేతకు ఒక్క మాట కూడా చెప్పకుండా తాలూకా స్థాయి సమావేశం ఏమిటని ప్రశ్నించారు. పెద్దకడబూరు మండలంలో ప్రధాని నరేంద్ర మోదీ పేదలకు అందజేసే గ్యాస్ సిలిండర్ల జాబితా తయారీలో కూడా మండల అధ్యక్షురాలు అయిన తనను ఇక్కడి బీజేపీ నేత పక్కన పెట్టారని ఫిర్యాదు చేశారు. సమావేశాన్ని అడ్డుకొని తీరుతామని చెప్పడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇచ్చి మహా నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సమావేశాన్ని అర్థాంతరంగా ముగించారు. దీంతో జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంతప్ప సమావేశానికి దుమ్మా కొట్టారు. ఇందులో వివిధ గ్రామాల నుండి వచ్చిన పురుషోత్తం రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రాంతానికి, గ్రామానికి నిరంతరమైన నాణ్యతతో కూడిన విద్యుత్

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రతి ప్రాంతానికి, గ్రామానికి నిరంతరమైన నాణ్యతతో కూడిన విద్యుత్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి పలు జిల్లాల్లో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు,సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లోభాగంగా ఎమ్మిగనూరు మండలం బనవాసిలో నిర్మించనున్న 220/132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బనవాసి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ కృష్ణ కుమార్, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరమైన నాణ్యత విద్యుత్తును సరఫరా చేసేందుకు గాను ట్రాన్స్మిషన్ కెపాసిటీ పెంచుతూ14 జిల్లాలో 28 సబ్ స్టేషన్లకు గాను ఇప్పటికే 620 కోట్ల రూపాయల వ్యయంతో 12 సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారని, 2,479 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 16 సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేశారని అందులో భాగంగానే ఎమ్మిగనూరు మండలం బనవాసి లో వ్యవసాయ, గృహరంగం, పారిశ్రామిక అవసరాలు తీర్చేందుకు 12 ఎకరాల విస్తీర్ణంలో 148 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 220/132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పటివరకు బనవాసి ప్రాంత పరిధిలో 220 /132 /33కె.వి. విద్యుత్ ఉపకేంద్రము లేదని, ఈ విద్యుత్ ఉపకేంద్రము ద్వారా చుట్టుప్రక్కల ప్రాంతాలైన ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ మంత్రాలయం మండలాలు వేగంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ బాబ్రు వహాన్, సుధాకర్, ఈ.ఎస్.సి.గౌడ్, డిఈఈ శివకుమార్, జోహా, కృష్ణారెడ్డి, ఏఈఈ శ్రీనివాసులు, తంజిల్ భాష, సురేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో బంగారమ్మ, ఎంపీపీ కేసన్న, జడ్పిటిసి అనసూయమ్మ, సర్పంచ్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

▶రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

▶ముమ్మరంగా ఏపీ రైతు సంఘం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - ఆస్పరి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి నాగేంద్రయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఏపీ రైతు సంఘం సభ్యత్వ నమోదును వివిధ గ్రామాలలో ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కష్టపడి పండించిన ధాన్యం తిని అందరు బతుకుతూ జీవనం కొనసాగిస్తున్నారని, రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేసేది కమ్యూనిస్టులేనన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టత లేదని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రైతు రుణాలను మాఫీ చేసి, 60 సంవత్సరములు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, రైతు ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపీ రైతు సంఘం నాయకులు కే.ఉరుకుందప్ప, ఈరన్న, బి.ఉరుకుందప్ప, రైతులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - ఆలూరు : రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ఘోరంగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మండిపడ్డారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కే భూపేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురవక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కర్నూలు జిల్లా మొత్తం మీద కరువు చాయాలు ఏర్పడ్డాయని, అయితే కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా గుర్తించి, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని గ్రామాల్లో వలసలను నివారించి 250 రోజులు ఉపాధి పనిని తక్షణమే ప్రారంభించి 600 రూపాయలు రోజువారి వేతనంగా కూలీలకు చెల్లించాలని, గ్రామాలు, మండలాల్లో నీటి ఎద్దడిని నివారించాలని, ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆలూరు ప్రాంతంలో రోడ్డు వ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని, పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, కొత్త రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని గిడ్డయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి రంగన్న,రైతు సంఘం నాయకులు చంద్రకాంత్ రెడ్డి, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ,మొలగవల్లి గ్రామ కార్యదర్శి రంగయ్య చౌదరి,పులి రంగన్న,రామాంజనేయులు,సిద్ధ,ఓబులేసు పాల్గొన్నారు.

సీపీఐ, రైతుసంఘం పోరాటాల ఫలితమే కరవు జిల్లాగా ప్రకటన

▶▶60 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10వేలు పింఛన్ ఇవ్వాలి

▶▶తక్షణమేం పంటనష్టపరిహారం రైతులకు అందించాలి

▶▶డిసెంబర్ 18, 19న రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

▶▶రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం

విశాలాంధ్ర - వెల్దుర్తి : రైతు సంఘం, సిపిఐ ఉమ్మడి పోరాటాల ఫలితమే నేడు కర్నూలు జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించడం జరిగిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ డిసెంబర్ 18, 19వ తేదిలలో ఎమ్మిగనూరులో జరిగే రాష్ట్ర మహాసభలను రైతులు, కార్మికులు, కర్షకులు ఐక్యమత్యంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఏపి రాష్ట్రమహాసభలను మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని, అందులోభాగంగానే ఎమ్మిగనూరులో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో 25 వేలకు పైగా సభ్యత్వాలను నమోదు చేసేందుకు వెల్దుర్తి మండలంలోని రాముళ్ళకోట, బోయినపల్లె గ్రామా లలో కూడా పర్యటించడం జరిగిందన్నారు. పది సంవత్సరవాలుగా అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ రైతుల కష్టాలను, వారు ఎదుర్కునే ఇబ్బందులను ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించక పోవడం, పంటలకు సబ్సిడిలు ఇవ్వకపోవడం, రైతులు సాగుచేసిన పంటలు నష్టపోతే అడిగేవారు లేకపోవడం దారుణమన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక ప్రాజెక్ట్ కూడా నిర్మించలేదని, కర్నూలు జిల్లా లోని హంద్రినీవా కాలువకు పంట కాల్వలు ఏర్పాటు చేయలేదని, వాటితో రైతులు పంటలు సాగుచేసుకోవడానికి వీలులేకుండా పోయిందన్నారు. రైతులు వేసి పంటలు సరైన సమయానికి చేతికి అందగా, పంటలు పండకా రైతులు అప్పులలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా మొత్తం కరవుతో అల్లాడుతుందని, ఏపిరైతుసంఘం, సిపిఐ ఉమ్మడి పోరాటాల ఫలితమే కరవు జిల్లాగా ప్రకటించారన్నారు. పంట నష్టపోయిన రైతుస్నలకు ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు తీసుకోలేదు, పంట రుణాలు మాఫీ చేయాలని, పంటల భీమా నగదు చెల్లించాలని, రాబోయే కాలానికి 90శాతం సబ్సిడిపై విత్తనాలు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, వలసలను నివారించాలని, పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్ట్ లను తక్షణమే పూర్తి చేయాలని, గుండ్రేవుల, వేదావతి, ఆర్ ఎస్ ప్రాజెక్ట్ లను, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న 108 చెరువులకు నీటితో నింపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విధంగా 60 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ.10వేలు పించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహసభలలో భవిష్యత్తు కార్యచరణలో చేయబోయే ఉద్యమాలు, ధర్నాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వెల్దుర్తి మండల సిపిఐ రైతు సంఘం కార్యదర్శి జి.మాధవ కృష్ణ, అ ధ్యక్షులు బాలరాజు, డి.రాజు, సిపిఐ సహాయ కార్యదర్శి రైతులు పుల్లయ్య,మాదన్న, చిన్నమాదులు, ఆటో శివ, తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శప్రాయుడు అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద వున్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారన్నారు. ఆడపిల్లలకు చదువు అవసరం అని ఆనాడే పాఠశాలలను నెలకొల్పిన మహనీయులు జ్యోతిబాపూలే అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, ఏఈఓ జాకీర్ హుస్సేన్, మరియు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు డిమాండ్ చేశారు.మంగళవారం మండల కార్యదర్శి బి రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్మికులతో కలిసి జిల్లా కలెక్టరెట్ అడ్మనిస్ట్రేటివ్ అధికారిని గీతాప్రతిమను కలిసి పెండింగ్ జీతాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 5నెలలుగా జీతాలు లేక స్వచ్ఛభారత్ పారిశుద్ధ కార్మికులు అల్లాడుతున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ భారత్ కార్మికులు అర్ధాకలితో ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నా,ఈ ప్రభుత్వానికి కనికరం లేదన్నారు.5నెలలుగా జీతాలు లేక కుటుంబం గడవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు పోలేశ్వరమ్మ,సువర్ణ,నాగరాజు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం

విశాలాంధ్ర-పత్తికొండ : కరువు సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశం భవనంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరై సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న మాట్లాడుతూ ఈ ఏడాది తీవ్రవర్షాభావ పరిస్థితుల కారణంగా రైతుల వేసిన పంటలన్నీ ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కరువు సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గ్రామాలలో వలసలను నివారించి, ఉపాధి హామీ పనులను తక్షణమే చేపట్టాలన్నారు. హౌసింగ్ అధికారులు జగనన్న కాలనీలలో ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ల చేత ఇళ్ల నిర్మాణాలు చేపట్టడాన్ని ఎంపీపీ నారాయణదాసు తప్పుపట్టారు.పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని,విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ విష్ణు ప్రసాద్, ఎంపీడీవో కవిత, వైస్ ఎంపీపీలు బలరాముడు, రంగమ్మ, కోఆప్షన్ సభ్యులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో శంకరాస్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఈ నెల 25,26 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం,మహబూబ్ నగర్ జిల్లా,జడ్చర్లలో జరిగిన 16వ నేషనల్ లెవెల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ లో కర్నూల్ శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి పి రేవంత్ కుమార్ పాల్గొని కథస్ విభాగంలో బంగారు పతకం,కుమితీ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ విభాగంలో మొదటి స్థానం సాధించాడు. బంగారు పతకం,గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న పి రేవంత్ కుమార్ ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి .హరికిషన్ ,ప్రిన్సిపల్ శ్రీనివాసులు విద్యార్థిని అభినందించడం జరిగింది. కళాశాల డైరెక్టర్ హరికిషన్ మాట్లాడుతూ రేవంత్ కుమార్ భవిష్యత్తులో ఇలాంటి పథకాలు ఇంకా ఎన్నో సాధించి కాలేజీకి ,జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ సుమలత ,ఫిజికల్ డైరెక్టర్ మద్దయ్య పాల్గొని విద్యార్థిని అభినందించారు.

అస్వస్థకు గురైన వారికి పరామర్శ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిన్న కలుషిత నీరు తాగి 50 మంది,20 మంది చిన్న పిల్లలు అస్వస్థకు గురై కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడం తో అస్వస్తకు గురైన వారిని మరియు చిన్న పిల్లల్ని, వారి కుటుంబ సభ్యులను కొంత మంది పరిస్థితి విషమంగా ఉన్న వారిని పరామర్శించి సంభదిత సూపరింటెంట్ని డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి త్రాగు నీరు కూడా ఇయ్యలేని దుస్థితి లో ఉంది ఈ వైసీపీ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఆమె వెంట లక్ష్మీపురం పుల్లారెడ్డి, వెంకటస్వామి ఉన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 29,నవంబర్ 2023

వీధి కుక్కల వీరంగం

నలుగురిపై దాడి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -గోనెగండ్ల : గోనెగండ్ల మండల కేంద్రంలో కుక్కకాటు భారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వ అధికారుల్లో మాత్రం చలనం లేదని జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా తెలిపారు, మండల కేంద్రంలోని శ్రీ చింతలముని నల్లారెడి స్వాముల వారి సత్రంలో నిద్రించే ఇద్దరు భక్తులపై నిరాశ్రయులైన ఇద్దరు వృద్ధులపై మంగళవారం తెల్లవారు జామున వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను జనసేన నాయకులు టీకాలు వేయించారు. గ్రామాల్లో సామాన్య ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిన స్థానిక నాయకులు ఇళ్లకే పరిమితం కాగా అధికారులకు మాత్రం ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని వారు ప్రశ్నించారు. దాదాపు మండలంలో 2023" సం" లో 11 నెలల వ్యవధిలోనే 1004 మంది పిల్లలు,మహిళలు, వృద్దులు కుక్కకాటుకు గురికావడం బాధాకరమని అన్నారు, పిల్లలను బడికి పంపాలంటే భయం రాత్రి వేళల్లో సన్నకారు వ్యాపారులు పనులు ముగించుకొని ఇళ్లకు రావాలన్న భయమే. కుక్కలు అరిస్తే కరుస్తాయనే భయంతో పరుగులు పెట్టే పరిస్థితులు లెక్కలేనన్ని ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని అధికారుల సహాయంతో వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నల రాయుడు, సుధాకర్, జనసేన నాయకులు మాలిక్, సుబాన్, మహబూబ్ బాషా, ఇబ్రహీం, రంగస్వామి, జిలాన్ పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తే సమస్యలు తీరుతాయి

విశాలాంధ్ర - హొాలగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు నాయుడు వస్తే ప్రజా సమస్యలు తీరుతాయని మాజీ ఎమ్మెల్యే ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మన్నారు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా హొాలగుందకు వచ్చారు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మను టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతించారు జంగాల కాలనీ బీసీ బీసీ కాలనీలో తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయ డంకా మోగిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలనను టిడిపి నాయకులు, కార్యకర్తలు పోరాడాలని ఎవరు అధైర్య పడద్దని అందంగా ఉంటానని భరోసా ఇచ్చారు రాష్ట్రంలో చంద్రబాబు ఉంటే సాగునీటి ప్రాజెక్టుల తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు కచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు అధికార పార్టీ నాయకులు దాచుకో దోచుకో విధంగా ఉన్నారని ఆరోపించారు కార్యక్రమంలో మండల టిడిపికన్వీనర్ డాక్టర్ తిప్పయ్య టిడిపి నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి శేషన్న నబిరసూల్ ఎర్రి స్వామి జి తిమ్మారెడ్డి కాకి సీతయ్య జంగాల రామాంజిని గోవర్ధన్ మంగయ్య తిక్క స్వామి సురేష్ సవరప్పసర్పంచ్ సుధాకర్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న ఆట శేషగిరి ఐటీడీపీ నాయకులు నాగేంద్ర హనుమంతు రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మొహమ్మద్ ఆదమ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీవై పార్టీ అధ్యక్షులు బి.రామచంద్ర యాదవ్ ఎల్లార్తి రాక

విశాలాంధ్ర - హొాళగుంద : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు ఆర్ సి సి మీడియా రాష్ట్ర ప్రతినిధి యువ న్యాయవాది ఎల్లార్తి అర్జున్ ఆహ్వానం మేరకు బీసీవైపార్టీ రాష్ట్ర సమన్వయ సారథి రాచ కౌలుట్ల యాదవ్, బీసీవైపార్టి జాతీయ అధ్యక్షులు బి.రామచంద్ర యాదవ్ తో మంగళవారం చర్చించి ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఎల్లార్తి గ్రామంలోని హజరత్ షాషా శేక్షావలి తాతల దర్శనం చేసుకుంటారని తదనంతరం అర్జున్ నివాసంలో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి పై చర్చలు మరియు కుటుంబ సభ్యులతో అల్పాహారం తీసుకుని తర్వాత ఆదోనికి చేరుకుంటారన్నారు. షెడ్యూల్ ఖరారు చేయడం జరిగిందని ఎల్లార్తి అర్జున్ పత్రికా విలేకరులకు తెలిపారు.బీసీవైపి అధినేత బి.రామచంద్ర యాదవ్ ఎల్లార్తి గ్రామానికి వస్తున్న శుభ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ చుట్టుపక్కల అన్ని మండలాల,అన్ని గ్రామాల ప్రజలు,యువకులు,అభిమానులు,కార్యకర్తలు,భారీ ఎత్తున హాజరై రామచంద్ర యాదవ్ ఆహ్వానం చేసుకొనుటకు తమవంతుగా కృషి చేయాలనీ ఎల్లార్తి అర్జున్ పిలుపునిచ్చారు.

వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, చేపడుతున్న వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రను జయప్రదం చేయాలని అమ్మ వికలాంగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈరన్న, వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం పట్టణంలోని టిటిడి మఠం ప్రాంగణంలో " అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం" జిల్లా స్థాయి వికలాంగుల సమావేశం అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు వైసిపి ప్రభుత్వం వికలాంగులకు రూ,,6వేలకు పెన్షన్ పెంచాలని,బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, 4శాతం పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగుల హక్కులను, చట్టాలను,రాయితీ, రిజర్వేషన్లు సాధన కోసం డిసెంబర్ 8 నుంచి 11వ తేదీ వరకు "100 కిలోమీటర్ల వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర" ను చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు.ఆదోని డివిజన్ కేంద్రంలో మొదలయ్యే "వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర" కు గ్రామాల నుంచి వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షులు బిసి నాగరాజు,ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు కే రామాంజనేయులు,తాలూకా ప్రధాన కార్యదర్శి బి.పెద్దయ్య, టౌన్ అధ్యక్షుడు బి.రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

విద్య ప్రదాత జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - దేవనకొండ : మండల పరిధిలోని తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గాదె రోశన్న మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజికవేత్త సంఘ సేవకుడు అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళలకు విద్య అభ్యసించడానికి కృషి చేశారన్నారు. దిగువ కులాలకు చెందిన ప్రజలకు సమాన హక్కులు సాధించడంలో అణగారిన వర్గాల అభ్యుత్తి కోసం ఉద్యమం రిజర్వేషన్లు సృష్టించిన గొప్ప దర్శనికుడు డాక్టర్ బి .ఆర్. అంబేద్కర్ కు ఉన్న గురువులలో జ్యోతిరావు పూలే ఒకరు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళ ఉపాధ్యాయులు పాల్గొని జ్యోతిరావు పూలే గురించి వివరించారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణ మాల మహానాడు అధ్యక్షుడు ఎద్దుల చెన్నయ్య స్వగృహం నందు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న,రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఏసేపు, ఐఎఫ్టియు టౌన్ సెక్రటరీ బాబు, వీరేష్, లక్ష్మన్నలు కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు జ్యోతిరావు పూలేని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వెనుకబాటు తనం ను గ్రహించి, వారికి అక్షరాస్యత కల్పించాలని ఉద్దేశంతో భార్య సావిత్రిబాయి పూలే కు విద్యను నేర్పించి, ఆమె నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మహిళలకు అక్షరాస్యత నేర్పించిన ఘనత వారిదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూల్ నగరంలో మండల ప్రజా పరిషత్ స్కూల్లో తనిఖీ నిర్వహించారు. మండల అధికారి శ్రీనివాసులు యాదవ్, తాసిల్దార్ టీవీ రమేష్ బాబు మంగళవారం మండల ప్రజా పరిషత్ ఉర్దూ స్కూల్ ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ పరిశీలించారు అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం మిడ్ డే మీల్స్ అందుతుందా లేదని అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ రమేష్ బాబు చేసిన వంటలను విద్యార్థులకు భోజనం వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బిఎల్ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర- హొాళగుంద : మధసి కురువ సంఘం ఆఫీసులో మంగళవారం మదాసి మరియూ మదారి కురువల ఆత్మీయ సమ్మేళన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హొాళగుంద మదాసి కురువ మండల అ్యక్షుడు పంపన్న,సలహా దరుడు శేశప్ప,ఎండీ హొళ్లి సర్పంచు సుధాకర్,మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే కనకదాసు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అని ఆయన అన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్

విశాలాంధ్ర - ఆస్పరి : రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపే లక్ష్యంగా గృహ సారథులు, కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్, నారాయణస్వామి తనయుడు మహేంద్రలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నహొతూరు గ్రామంలో జగనే మళ్ళీ ఎందుకు సీఎం కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా బిసి హాస్టల్లో జోతి రావు పులే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత జోతి రావు పులేను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో నడుచుకావాలని ఆకాంక్షించారు. అనంతరం సచివాలయ కేంద్రంలో సంక్షేమం అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ గోవర్ధన్, సచివాలయ మండల కన్వీనర్ బసవరాజు, సొసైటీ సీఈఓ అశోక్, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నాయకులు లక్ష్మన్న,రాజన్న గౌడ్, కౌలుట్ల, రామాంజనేయులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర - చిప్పగిరి: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేస్తే ప్రాణాలు కాపాడిన వాళ్ళు అవుతారని గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం గుంటకల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి చేసుకోవడంతో మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన ఆలూరు ఉగాది రాము యాదవ్ ను జన విజ్ఞాన వేదిక హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గుంటకల్ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా ఆలూరు ఉగాది రామును శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రక్తదానం దాత ఆలూరు ఉగాది రాము మాట్లాడుతూ గుంటకల్లు నందు బ్లడ్ బ్యాంకు ఏర్పాటు అవినప్పటి నుండి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినప్పుడల్లా 16 సార్లు రక్తదానం చేశానన్నారు. ఎందుకు గాని నన్ను సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తమ్ముడు ఇలాంటి అపోహలు వద్దని ఎవరైనా ఆపదలో ఉంటే రక్తదానం చేసి వాళ్ళు ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, గుంటకల్ మున్సిపల్ చైర్మన్ భవాని, కార్పొరేటర్లు, స్వచ్ఛంద సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త పూలే

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మహాత్మ జ్యోతి రావ్ పూలే గొప్ప సంఘ సంస్కర్త అని మండల తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సామాజిక అసమానతల పట్ల అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు పూలే అన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త అని మహిళా అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేసి సమాజంలో బహుజనులకు బాసటగా నిలిచిన వ్యక్తిగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేష్, వీఆర్వోలు కృష్ణ మూర్తి, శ్రీనివాసులు, ఆంజనేయులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - హొాలగుంద : మండల కేంద్రమైన హొాళగుంద లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగరాజ దళిత సమైక్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు ఈరన్న బుడగ జంగాల నాయకుడు రామాంజనేయులు, బుడగ జంగాల రామదాసు దళిత నాయకుడు దేవేంద్ర. బుడగ జంగాల గోవిందు బుడగజంగాలు ఈరన్న బుడగ జంగాల రంగన్న శివ, బి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - చిప్పగిరి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతతో పాటు కుల వివక్ష వ్యతిరేకతకు కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు విశ్రాంతిభవనమునందు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల బీడు లక్ష్మన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరన్న, బసవరాజు, కేఎల్ స్వామి దాస్, పద్మ ఆర్ట్స్ చంద్ర, చిప్పగిరి గోవిందు, కాంగ్రెస్ యువ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్, వెంకటేష్, బంటన హాల్ చంద్ర, ఈరమ్మ, నీలావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ప్రజల వద్దకే పాలన వైఎస్ఆర్సిపి ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని జెడ్పిటిసి సభ్యురాలు కసాని పుణ్య లక్ష్మీదేవి, మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొండపల్లి గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలనలో సంక్షేమం, అభివృద్ధి పనుల కోసం రూ.18,80,37,386లు ఖర్చు చేసిందన్నారు. 4,165 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 12,20,47,452లు ప్రత్యక్షంగా వారి వ్యక్తిగత ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందన్నారు. పరోక్షంగా 1331 మంది లబ్ధిదారులకు రూ. 5,57,89, 934లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలోఎంపీటీసీ కపురం శివమ్మ, సర్పంచులు ఇరిగేల లక్ష్మీ పద్మ,జ లక్ష్మీదేవి, ఈవోపీఆర్డి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం, సుచరిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బి.సి.లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : బి.సి ల వెనుక బాటు తనానికి చట్టసభల్లో రిజర్వేషన్ లేక పోవడమే కారణమని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేస్తామని, పార్టీలు మా పోరాటానికి మద్దతు ఇచ్చే వారికే బి.సి.సంఘము మద్దతు ఎన్నికల్లో ఇస్తామని జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ అన్నారు. వెలుగోడు పట్టణంలో ని వేంపెంట రహదారిలో మహాత్మా జ్యోతిరావు పూలే 133 వర్ధంతి సందర్భంగా జాతీయ బి.సి.సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిటిల్ ఏంజిల్స్ హైస్కూలు కరస్పాండెంట్ డా.ఇమ్మానియెల్ , ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.నాగశేషులు , ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగశేషులు , కె.వి.పీఎస్ జిల్లా కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అస్పృశ్యత, అంటరానితనం నిర్మూలనకు, బాలికల విద్యకోసం, వయోజన విద్య, వితంతు వివాహాల కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.సి.నాయకులు నాగేశ్వరరావు యాదవ్, పేపర్ ఏజెంట్ శివుడు ,రామకృష్ణ , సి.ఐ టి.యూ అధ్యక్షుడు తల్లం శ్రీనివాసులు,టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే 133 వర్ధంతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: అంటరానితనం, అస్పృశ్యత నివారణ కొరకు బాలికల విద్య కోసం మహాత్మా జ్యోతిరావు పూలే విశేషంగా కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ డా.మారూప్ ఆసియా అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 133 వర్ధంతి సందర్భంగా జాతీయ బి.సి.సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్ నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, కార్యదర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ బి.సి.లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేస్తామని, అన్ని పార్టీలు మా పోరాటానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థ ల చైర్మన్ గంజి రాజశేఖర్, మున్సిపల్ కో అప్షన్ మెంబర్ రషీద్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త పూలే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది.. మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 133 వర్ధంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్ నందు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే కు నివాళులు

విశాలాంధ్ర - వెలుగోడు : మహాత్మా జ్యోతిరావు పూలే కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ ఇంచార్జి హుస్సేన్ బాషా అన్నారు. వెలుగోడు పట్టణంలో ని వేంపెంట రహదారి లో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ డి పి ఐ శ్రీశైలం అసెంబ్లీ కమిటీ మేంబర్ ఆరిఫ్ హుస్సేన్, సద్దాం,మండల నాయకులు రహిమాన్, రఫీ, పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వం రావాలని ప్రజల కోరిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ టిడిపి నేతలు అన్నారు. నగరంలోని 49 వ వార్డులోని ఎన్.ఆర్ పేటలో తెలుగుదేశం పిలుస్తోంది నగరమా మేలుకో కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం, జనసేన పార్టీల మేనిఫెస్టో గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కర్నూల్లో టి.జి భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టి.జి భరత్ గెలిస్తే ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తారని వివరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ పెరిగిపోయిన ధరలతో ప్రజలు విసిగిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిడిపికే ఓటు వేస్తామని ప్రజల నుండి స్పందన వస్తోందన్నారు. టిడిపి వస్తే అభివృద్ధి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు విక్రమ్ సింగ్, శంకర్ సింగ్, పరమేష్, రామ్మూర్తి, మన్సూర్, చంద్రశేఖర్, మణి ప్రకాష్, అసద్, హనుమంత్‌నాయక్,లక్ష్మన్న,నాగేంద్ర సింగ్,దాసు,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని యస్.లింగందిన్నే గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మన జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు తరతరాలకు మంచి జరుగుతుందని తెలిపారు. అనంతరం సచివాలయ పరిధిలోని మొత్తం లబ్ధిదారులు పొందినటువంటి ఆర్థిక లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసినటువంటి డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్, నాయకులు గంగులరామిరెడ్డి , గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, యాదవాడ సర్పంచ్ నరసింహ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జెసిఎస్ మండల కన్వీనర్ రామకృష్ణ, ఎంపీటీసీ హేమలత, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ రెడ్డి , నరసయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ -బనగానపల్లె : చంద్రబాబు నాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపుతో భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని టీడీపీ నాయకులు పేర్కొ న్నారు. మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 96 బూతు నందు, శివరామ టాకీస్ ఎదురుగా రిజిస్టర్ ఆఫీస్ ఏరియాలో, బీసీ కాలనీ నందు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి ,2024 ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుల్లారెడ్డి, రాయలసీమ సలాం, జాకీర్ హుస్సేన్, రమణ,షబ్బీర్ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- నందికొట్కూరు : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం నందికొట్కూర్ పట్టణం లోని ఆత్మకూరు రోడ్డు నందు ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి నందికొట్కూర్ ఎమ్మెల్యేతోగుర్ అర్థర్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, వైసీపీ జిల్లా ఎస్ సి విభాగం అధ్యక్షులు సగినేల.వెంకట రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ ఇనాయతుల్లా , వైసీపీ నాయకులు తమడపల్లి విక్టర్, విశ్రాంత పోలీసు అధికారి పెరుమాల్ల, జాన్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ చందమాల తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : జనం మెచ్చిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నందికొట్కూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రవి యాదవ్ అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండలంలోని శాతన కోట గ్రామంలో గ్రామ సచివాలయంలో సర్పంచ్ జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఎ పి నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు రవి యాదవ్, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.శాతనకోట గ్రామానికి చెందిన సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, రవి, ఉపసర్పంచ్ చాకలి లింగస్వామి, జే సి ఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మొల్ల షరీఫ్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి,దానమయ్య, పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రంలో పాములపాడు లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బీసీ ఐక్య సంఘం నాయకుడు డాక్టర్ నాగన్న మరియు బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జియల్ స్వాములు బీసీ జాతీయ సంఘం సభ్యులు సంజీవరాయుడు, వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ గోపాలు అధ్యక్షతన నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురువ ఎల్లయ్య, బాలరాజు, గౌడ సంఘం నాయకులు శివశంకర్ గౌడ్, షర్ఫుద్దీన్ ఆలీ, వాసు తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు దూదేకుల నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.బిసిల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను పలువురు కొనియాడారు.కార్యక్రమంలో దూదేకుల నూర్ భాషా మండల అధ్యక్షుడు పి లాలయ్య, ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మయ్య, కోశాధికారి నాగశేషు, ఉపాధ్యక్షుడు సుద్దపల్లె దస్తగిరి, ఉప కార్యదర్శి బి ఇమాములు, కమిటీ సభ్యులు పీరయ్య దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.